### విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్ : బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని ఉదయ నగర్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా నేడు మధ్యాహ్నం 3 నుంచి 3:30 గంటల వరకు ఈస్ట్ బృందావన్ కాలనీ, వెస్ట్ బృందావన్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ, సత్తి రెడ్డి నగర్ కాలనీ, ఆకృతి టౌన్‌షిప్, ఉదయ నగర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ ఎన్ వేణుగోపాల్ తెలిపారు.

### పనులు పూర్తిచేయాలి



జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బండారి శ్రీవాణి

రామంతాపూర్, జూన్ 13 : రామంతాపూర్ డివిజన్‌లో పెండింగ్ పనులను పూర్తిచేయాలని కోరుతూ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావు శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందిరా నగర్ మెట్ల గల్లీ డ్రైనేజీ పనులు పూర్తయినందున మిగతా సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. ఈద్గా నుంచి మార్కండేయ స్వామి గుడి వరకు, నెహ్రూనగర్ లో స్టామ్‌వాటర్ డ్రైన్ పనులను మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు.

### ఆర్టీఏ అధికారుల తనిఖీలు



ఉప్పల్, జూన్ 13 : ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో ఉప్పల్ ఆర్టీఏ అధికారులు శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై తిరిగే వాహనదారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిబంధనలు పాటిస్తూ చట్టాన్ని గౌరవించాలని తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



కుషాయిగూడ, బీఎస్ రెడ్డి నగర్‌లో సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న స్నేహమిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

చర్లపల్లి : నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, బీఎస్‌రెడ్డి నగర్, సాయికృష్ణ ఎన్‌క్లేవ్, శివసాయినగర్, న్యూవాసవీ శివనగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, సోనియాగాంధీ నగర్, డీసీ కాలనీ, చర్లపల్లి, బీఎన్‌రెడ్డి నగర్ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జీహెచ్‌ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పనులను త్వరతగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, చర్లపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుషాయిగూడలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేసి పిల్లలకు మంచి ఆహారం అందించాలని, బస్తీ దవాఖానలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ డీఈ బాలకష్ణ, ఏఈ స్వరూప, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, నేమూరి మహేశ్ గౌడ్, కనకరాజు గౌడ్, పాండాల శివకుమార్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, డప్పు గిరిబాబు, కడియాల బాబు, దాసరి జయకృష్ణ, అనిల్, కనకయ్య, రాఘవరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

### డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించండి

కాప్రా, జూన్ 13 : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని స్నేహమిత్ర డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం సైనిక్‌పురిలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి తమ సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూలులో 17 ఏండ్లుగా ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ ఆటో, వ్యాన్లు నడుపుతున్నామని తెలిపారు. అయితే ఈ సంవత్సరం నుంచి బస్సులు, వ్యాన్లలో పిల్లలను ఆటో, వ్యాన్‌లో ఎక్కవద్దని, మా బస్సుల్లోనే రావాలని స్కూలు యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారని ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఢిల్లీ పబ్లిక్ స్కూలు యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, ఆటో, వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోనాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



మల్కాజిగిరి : ఆషాఢ బోనాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆలయ కమిటీల సభ్యులు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తొలి సీఎం కేసీఆర్ అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పండగను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జేఏసీ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, ఫరీద్, జె.కె.సాయిగౌడ్, బాలకృష్ణ, శంకర్, శ్రీనివాస్, గణేశ్, వినీత్ పాల్గొన్నారు.










## కగార్ పేరుతో..మారణహోమం దుర్మార్గం



మాట్లాడుతున్న తెలంగాణ సాంస్కృతిక సారథి, చైర్‌పర్సన్ గద్దర్ వెన్నెల

జవహర్‌నగర్, జూన్ 13 : కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై మారణహోమం సృష్టించడం దుర్మార్గమని తెలంగాణ సాంస్కృతిక సారథి, చైర్‌పర్సన్ గద్దర్ వెన్నెల నిలదీశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో క్రాంతి కళా బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ‘ ఆదివాసీల హననం ఆపండి... శాంతి చర్చలు జరపండి’ అంటూ అఖిలపక్ష నాయకుల సమక్షంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దర్ వెన్నెల హాజరయ్యారు. ప్రధాని మోదీ, అమిత్‌షా పారా మిలటరీ బలగాలతో మారణహోమం సృష్టించడం సరికాదని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 17న ధర్నాచౌక్‌లో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, శ్రీకాంత్ యాదవ్, ఉమామహేశ్, అనురాధ, చంద్రమౌళి, షేక్‌షావలీ, నగేశ్, యాదగిరి, ఎస్‌కే మీరా, శివబాబు, వెంకటాచారి, సునిత, నాగరాజు, ప్రకాశ్, యాకన్న పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



మల్కాజిగిరి : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ ఉన్నారు. పటేల్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో బాత్‌రూమ్‌లు, పవర్ బోర్, వంటశాల, ఫ్లోరింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. హెచ్‌ఎం అజయ్, టీచర్ వసంత, అంగన్‌వాడీ టీచర్లు సంతోష, సునీత, కల్యాణి, మౌనిక, ఆశవర్కర్లు జయశ్రీ, హేమలత, నాయకులు రాములు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ రావు, శ్రీధర్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పోచారం : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పోచారం మున్సిపాలిటీ 18వ వార్డు మాజీ కౌన్సిలర్ బద్దం మమత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పోచారం పాఠశాలలో నోటు పుస్తకాలను అందజేశారు. పోచారం పాఠశాలలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వం తరపున ఎలాంటి లోటు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి



పనులు పరిశీలిస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

ఉప్పల్ : కాలనీల సమగ్రాభివృద్ధి కృషి చేస్తున్నామని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్ అన్నారు. రాఘవేంద్ర నగర్ నుంచి ఇందిరానగర్‌కు వెళ్లే దారిలో ఆర్‌ఎస్ తిరుమల టవర్స్ నుంచి శాంతి గార్డెన్స్ వరకు రూ.10లక్షలతో కొత్తగా చేపడుతున్న డ్రైనేజీ పనులను శుక్రవారం కార్పొరేటర్ పరిశీలించారు. సిమెంటు రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బండారి సహకారంతో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ వినీత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, రఫీక్, రహీం, వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆర్‌యూబీ నిర్మాణ పనులు పరిశీలన



రైల్వేగేటు వద్ద నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్న వివిధ శాఖల అధికారులు

నేరేడ్‌మెట్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గౌతంనగర్ డివిజన్ రైల్వేగేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రైల్వే, జీహెచ్‌ఎంసీ, విద్యుత్, వివిధ శాఖల అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. రైల్వేగేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అంచనావ్యయం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అధికారుల సమన్వయంతో స్థల సేకరణతో పాటు నిర్మాణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే ఇంజినీరింగ్ అధికారులు రవిప్రకాశ్, సతీశ్ బాబు, విద్యుత్ ఏడీఈ చంద్రశేఖర్, జలమండలి ఏఈ నవీన్, జీహెచ్‌ఎంసీ ఏఈ దివ్య జ్యోతి, బీఆర్‌ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, కావలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గుండ్ల పోచంపల్లి కమిషనర్‌కు వినతి



మున్సిపల్ కమిషనర్ స్వామికి వినతి పత్రం అందజేస్తున్న మాణిక్యరెడ్డి నగర్ వాసులు

మేడ్చల్ రూరల్, జూన్ 13: గుండ్లపోచంపల్లి పరిధిలోని ఊర్జిత – 2 పక్కన ఉన్న అపార్ట్‌మెంట్ డ్రైనేజీ నీటిని మాణిక్యరెడ్డి కాలనీలోకి కలుపవద్దని మున్సిపల్ కమిషనర్ స్వామికి కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. కాలనీలో నిర్మించిన డ్రైనేజీ లైన్ కలిపితే తమకు సమస్యలు వస్తాయని కలుపకుండా చూడాలని కాలనీవాసులు కోరారు.

కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జయపాల్ రెడ్డి, యాదవ్ నాయకుడు జనార్దన్ రెడ్డి, మాణిక్య రెడ్డి నగర్ కాలనీవాసులు సంతోష్, ఎల్లారెడ్డి, చంద్రకళ, శోభ, నవీన్ పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ గ్రావిటీ పైపులైన్ మరమ్మతుల కారణంగా..




శామీర్‌పేట : మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతుల కారణంగా నీటి సరఫరాకు శనివారం అంతరాయం కలుగుతుందని అధికారులు తెలిపారు. అలియాబాద్ మున్సిపల్ మజీద్‌పూర్ పరిధిలో పైపులైన్ పగలింది. అధికారులు మరమ్మతుల చేపడుతున్నారు. ఘట్‌కేసర్, దమ్మాయిగూడ, తూంకుంట, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ప్రాంతాల్లో రెండు రోజులు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

### గంజాయి సరఫరా..
## ఐదుగురి అరెస్టు

పోచారం : గంజాయి సరఫరా చేస్తున్న ఐదుగురిని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 12న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. చెంగిచెర్ల చెరువు సమీపంలో జరిపిన సోదాల్లో వేముల జాన్, మోహన్ వెంకట్ , మనీష్ , జూపల్లి రవితేజ , విశాల్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుంచి 10.440 కిలోల ఎండు గంజాయి, కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదుఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించారు.

### వృద్ధుడు అదృశ్యం



పీర్జాదిగూడ : వాకింగ్‌కు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. రాయంచ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న భాష కర్ల వెంకటేశ్వర్లు ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈనెల 3 న ఉదయం వాకింగ్‌కు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం తన కూతురు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి



అంకుశాపూర్‌లో జరిగిన రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు, పాల్గొన్న రైతులు



నారాయణపూర్‌లో సమగ్ర సస్యరక్షణపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

ఘట్ కేసర్ : వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం తెలిపారు. అవుషాపూర్, అంకుశాపూర్‌ల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. అంకుశాపూర్ సదస్సులో డాక్టర్ బలరాం మాట్లాడుతూ.. రైతులు సాగు ఖర్చులు, యూరియా వాడకం తగ్గించుకోవాలని కూరగాయలు సాగు చేయాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు కొని రసీదు భద్రపరుచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుధారాణి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈఓ జగదీశ్వర్, రైతులు గోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశ్, అవుషాపూర్‌లో డాక్టర్ నరేందర్ రెడ్డి, సురేశ్, బిక్షపతి గౌడ్, మచ్చేందర్ రెడ్డి, పోచిరెడ్డి, లక్ష్మారెడ్డి, ఐలయ్య, రైతులు పాల్గొన్నారు.

### సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి

శామీర్‌పేట, జూన్ 13 : సేంద్రీయ వ్యవసాయపై దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు డాక్టర్ డి.శ్రీదేవి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపల్ నారాయణపూర్‌లో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించి సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భార్గవి, తేజశ్విని, రైతులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

కీసర : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశానికి మండలస్థాయిలో విద్యార్థులను ఎంపిక చేస్తామని మండల విద్యాధికారి జమదగ్ని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, స్టడీ, బోనఫైడ్, ఆధార్, పుట్టిన తేదీ, కుల ధ్రువీకరణ పత్రం, 5 పాసు పోర్ట్ ఫొటోలు తీసుకురావాలని సూచించారు. సెలక్షన్ చీర్యాల్ ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం జి. రవీందర్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. బాలురకి కీసర ఉన్నత పాఠశాల పీడీ ఆనంద్, కీసర సెరినిటీ పాఠశాల, కీసర, బాలికలకు శారద హైస్కూల్, అనిత హైస్కూల్, చీర్యాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తురన్నారు. దరఖాస్తు ఫారాలను కీసర మండల విద్యాధికారి కార్యాలయంలో ఇవ్వాలని, శని, ఆదివారాలు మండల విద్యావనరుల కేంద్రం తెరిచే ఉంటుందన్నారు. వివరాలకు 6281607774 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.



### పోషకాహారంతో ఆరోగ్యం

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 13 : పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి రచ్చ రాంరెడ్డి గార్డెన్స్‌లో తడి, పొడి చెత్త, కంపోస్ట్ ఎరువుల తయారీ, పోషకాహారంపై మహిళలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సురేశ్‌రెడ్డి, జాతీయ పోషకాహార సంస్థ అధికారి ఋషికేశ్, మెప్మా ఏడీఎంసీ నరసింహ, మున్సిపల్ అధికారులు, మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

### వయోధికుల హక్కులు పరిరక్షించాలి



ఘట్ కేసర్ : అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోధికుల హక్కుల పరిరక్షణకు నిరసన కార్యక్రమం చేపట్టారు. వృద్ధులు పోషించుకోలేని స్థితిలో ఉంటే పిల్లలు భరణం చెల్లించాలని, ఆస్తిపై సంపూర్ణ అధికారం ఉండాలన్నారు. ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని, రైల్వేలో రాయితీలు పునరుద్ధరించాలని కోరారు.



కీసర : దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి, తిమ్మాయిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరభ్యాసం చేశారు. హెచ్‌ఎం జగన్‌మోహన్ , ఏఏపీసీ చైర్మన్ అబిదా బేగం పాల్గొన్నారు.



మేడ్చల్ కలెక్టరేట్ : కరీంగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు



గోధుమకుంటలో ప్రభుత్వ పాఠశాలలో.. నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు



శామీర్‌పేట : సంపూర్ణ విద్యాభ్యాసాన్ని సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని ఏఎంవో రవీందర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్ అన్నారు. బడిబాటలో మూడుచింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్ జడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ఎంఈవో భాగ్యమణి, హెచ్‌ఎం స్వప్నరెడ్డి, ఐఐఎల్ యాజమాన్యం, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథం, మధుకృష్ణ, నాయకులు కటికెల గోపి, వీరేశం, కీసరి నర్సిములు, పాండు, షావుకారి, మహేశ్, సాయి ఐశ్వర్య , టీచర్స్ అనిత, వినోద, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడిబాటలో.. అక్షరాభ్యాసం



రాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో...